విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : మచిలీపట్నం అభివృద్ధిని అడ్డుకుంటున్న స్థానిక నాయకుల తీరుపై సీఎంకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో మనస్థాపంతో పార్టీని వీడానని మచిలీపట్నం ఎంపీ బాలసౌరి అన్నారు. ఆదివారం టీడీపి జిల్లా అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు, పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్రలను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన మాట్లాడుతూ, టీడీపి జనసేన బిజెపి నేతలతో కలిసి మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. ఒక ఎంపీగా మచిలీపట్నానికి ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చానని, ముఖ్యంగా పోర్టు పనులు ప్రారంభమయ్యాయి అంటే అది నా కృషి అని అన్నారు. పట్టాభి సీతారామయ్య పింగళి వెంకయ్య లాంటి స్వాతంత్ర సమరయోధులను విస్మరించిన వ్యక్తులు మచిలీపట్నంలో ఉన్నారని, సీఎం జగన్ పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి రెండు ఎకరాల స్థలం కేటాయిస్తే స్థానిక నాయకత్వం నిర్మాణానికి అనుమతులు రాకుండా చేసిందని, మెడికల్ కాలేజ్ కు జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య పేరు పెడదామని సూచిస్తే స్థానిక ఎమ్మెల్యే దానికి అడ్డుపడ్డారని, ఇటువంటి చర్యలపై విరక్తి చెంది తన వైసీపీని వీడానని, ఇప్పటికైనా మచిలీపట్నం ప్రజలు అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారో తెలుసుకోవాలని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం లోనే ఉంటా- కొనకళ్ళ నారాయణ. ఇది ప్రతిపక్ష కుట్రేనని, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి, బాలసౌరి విజయానికి కృషి చేయాలని అన్నారు.

కలగానే వంతెన నిర్మాణం?

- కూలేందుకు సిద్ధంగా ఉన్న బ్రిడ్జి
- బెయిలీ బ్రిడ్జిపై నిషేధించిన భారీ వాహనాల రాకపోకలు
- పడరాని పాట్లు పడుతున్న రైతులు
- ఆగిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులు
- పక్కా వంతెన నిర్మాణంపై దృష్టి పెట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో చినముత్తేవి గ్రామ పొలిమేరలో అయినంపూడి మురుగు కాలవ పై నిర్మించిన వంతెన కూలిపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో పక్కా వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చి రెండేళ్ల అవుతున్నా అమలులో విఫలం చోటు చేసుకోవడంతోగ్రామస్తులలో తీవ్ర నిరాశ చోటుచేసుకుంది. ఆ డ్రేన్ పై దరిదాపు 10దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన కూలిపోవడంతో దాని స్థానంలో నిర్మించిన బ్రెయిలీ బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలకు నిషేధించటంతో ఆర్టీసీ బస్సులు సైతం తిరగని పరిస్థితి ఏర్పడింది. మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో ఈ పరిస్థితి దరిదాపు రెండు సంవత్సరాల కాలంగా కొనసాగుతూనే ఉంది. అయితే దీనిపై అటు ప్రభుత్వంకాని, ఇటు ప్రజాప్రతినిధులు కానీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు కానీ దృష్టిసారించ(లే)కపోవడంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళిఅక్కడ ఉందన్న రీతిలో కొనసాగుతూ ఎండమావులుగానే మారింది. దీనితో ప్రజలు, రైతులు, విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. అయితే ఈ సమస్య పరిష్కారానికి దీనిపై ఇప్పటికీ దృష్టి పెట్టే నాధుడే లేడని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠకులు దీనికి సంబంధించిన వివరాల్లోకి తొంగి చూస్తే.... మొవ్వ మండలంలోని చినముత్తేవి గ్రామంలో గల అయినంపూడి మురుగు కాలవ పైశతాబ్దకాలంక్రితం నిర్మించిన వంతెన రెండు సంవత్సరాల క్రితం కూలిపోయింది. దీనికి కారణం దాని మీద నుంచి భారీ వాహనం వెళ్లడంతో వంతెన దెబ్బతింది. శిధిలమైన స్థానంలో శాసనసభ్యులు అనిల్ కుమార్ చొరవతో సుమారు రూ.40 లక్షలతో బైలీ (ఇనుప రేకుల)బ్రిడ్జి నిర్మించారు. 2022 సంవత్సరంలో జూన్ ప్రాంతంలో వంతెనకూలిపోగా సుమారు రెండు నెలల కాలపరిమితిలో ఆగస్టు-సెప్టెంబర్ ప్రాంతంలో ప్రారంభించారు. అప్పట్లో బ్రిడ్జి ప్రారంభ సమయంలో ఎమ్మెల్యే పక్కా వంతెన నిర్మాణం కోసం కేంద్ర నిధులు సమకూర్చడానికి కృషి సలిపి త్వరలోనే పక్కా వంతెన నిర్మాణానికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అయితే బెయిలీబ్రిడ్జి నిర్మాణంతో భారీ వాహనాలు నడపరాదని ఆర్అండ్‌బి అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అప్పటినుంచి వాటితోపాటు ఆర్టీసీ బస్సులకు సైతం బ్రేక్ పడింది. అప్పటిదాకా అరకొరకగావచ్చే ఆ బస్సులు దీనితో పూర్తిగా ఆగిపోయాయి. దీనివలన దరిదాపు పది గ్రామాల ప్రజలే కాకుండా మొవ్వ, చల్లపల్లి, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లోని కళాశాలలో చదివే విద్యార్థులు ఇక్కట్ల పాలు అవుతున్నారు. వారు ప్రతిరోజు ఆటోలో కూచిపూడి కి వెళ్లి అక్కడి నుంచి బస్సులలో కాలేజీకి వెళ్లాల్సిన పరిస్థితి సంభవించింది. ఆటోలలో వెళ్ళలేని చినముత్తేవి, కారకంపాడు విద్యార్థులు అయ్యంకి అడ్డరోడ్డు వరకు నడిచి వెళ్లి అక్కడ నుంచి వారి కాలేజీలకు బస్సులపై ఇప్పటికి కూడా వెళ్తూనే ఉన్నారు. దీనితో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

నిడుమోలు, మంత్రి పాలెం, అవురుపూడి, చినముత్తేవి, కారకంపాడు (పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారధి స్వగ్రామం), పెదపూడి కూచిపూడి రావడానికి ఆటోలను ఆశ్రయించక తప్పట్లేదు. ఆటోలో మనిషికి ఛార్జిగా రూ.20 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నాన్నారు. దీనితో సామాన్యుల పరిస్థితి వర్ణనాతీతం. 2022వ సంవత్సరం నుంచి ఈ సమస్య అలాగే కొనసాగుతోంది. ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు అమలులో ఉండటంతో అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని దీని వంక కన్నెత్తి కూడా చూస్తున్న దాఖలాలు లేవు. అలాగే రైతులు సైతం తాము పంటలు పండించే ఉత్పత్తులను బయటకు తీసుకెళ్లాలంటేకూడా భయపడుతున్నారు. ఉత్పత్తులతో గల లోడు వాహనం తీసుకెళ్తే ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే ఆందోళనతో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో పామర్రు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న ఈ సమస్య పై దృష్టి సారించే వారికే మద్దతు ప్రకటిస్తామంటూ పలువురు గ్రామస్తులు బాహాటంగానే చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగారెండునెలల తర్వాత అధికారంలోకి వచ్చే ప్రజా ప్రతినిధులు మండలంలో స్వాగతం పలికే తొలి సమస్యగాదీనినేపేర్కొనవచ్చు. ఈ దశలో ప్రజలు ఏమి చేస్తారన్నది వేచి చూడాల్సిందే!!

కుండలకు పెరిగిన గిరాకీ

విశాలాంధ్ర-కూచిపూడి : వేసవికాలం పూర్తిగా ప్రవేశించక మునిపే ఎండలు అధికంగా వేస్తూ రోహిణి కార్తిని తలపిస్తున్న ఈ తరుణంలో మంచినీటికూజాల(పేదవాని ఫ్రిజ్)కు గిరాకీ గ్రామాలలో అనుభవజ్ఞులైన పెద్దలు, వైద్యులు సైతం ఫ్రిజ్లో నీరు తాగరాదనిజారీ చేస్తున్న హెచ్చరికలతో భయపడుతున్న కుటుంబాలు కొత్తకుండలలో నీరు తాగి దప్పిక తీర్చుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దీనితో కూజా లకు పెరిగిన డిమాండ్ దృష్ట్యా ఒక్కొక్కటి 150 రూపాయల నుంచి 200 రూపాయలు వరకు ధర పలుకుతోంది. దీనితోపాటు పై మూత కూడా తీసుకుంటే 250 రూపాయల వరకు అమ్మకందారులు తీసుకుంటున్నారు. వీటిని కొనుక్కుని పిల్లల ఇసుకపోసి పెట్టుకుని మంచినీరు పోసుకోవడంలో పేద, సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు నిమగ్నమైనారు.మార్చి నెలలో ఉదయం 9 గంటల నుంచి ఎండలు విపరీతంగా వేసి వేడిగాలుల వేస్తూ అత్యధిక డిగ్రీల వేడి నమోదు అవ్వడంతో దాహార్తి విస్తృతంగా పెరుగుతోంది. ఈనేపద్యంలో ప్రతి ఒక్కరి దృష్టి పేదవాని ఫ్రిజ్ లపైపెరగడంతో కుండల పని చేసేవారి ఇళ్ల వద్దే కాకుండా ప్రధాన సెంటర్లలో వీటిని విక్రయించే వ్యాపారస్తుల దుకాణాల వద్దకూడా డిమాండ్ పెరిగింది.

'ప్రజా దీవెన'లో ఉప్పాల

విశాలాంధ్ర-గూడూరు : పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో ఆదివారం పోసిన వారిపాలెం, పిండి వారి పాలెం, గంజాలవారిపాలెం గ్రామం ఎన్నికల ప్రచారంలో భాగంగా "ప్రజా దీవెన" కార్యక్రమంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి రాము కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక. ఈ కార్యక్రమంలో రాము ఎన్నికల కరపత్రం పంపిణీ చేస్తూ మాట్లాడుతూ ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి.మీకోసం ఒక అన్నలా, తమ్ముడిలా పనిచేస్తా.సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చేశాం. మీ సమస్య.. నా సమస్యగా భావించి వాటిని తీర్చే బాధ్యత నాది అని తెలియజేస్తున్నాను. మీకోసం ఒక అన్నలా, తమ్ముడిలా పనిచేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిపై వైసీపీ లీడర్ దాడి

గాయపడిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుడివాడ : తనపై కావాలని వైసిపి నాయకుడు పసుపుకుర్తి బాబ్జీ(గుడ్లవల్లేర్ బాబ్జి) తాళంతో తన కంటిలో పొడించినట్లు నిమ్మగడ్డ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిమ్మగడ్డ శ్రీనివాసరావు విలేకర్లుతో మాట్లాడుతూ వలివర్తిపాడు పంచాయతీ పరిధిలోని బైపాస్‌రోడ్డు లోని గణేష్ ప్యారడేజ్ అపార్టుమెంట్‌లో ఉన్న తనపై కావాలని బాబ్జీ నీవు ఇక్కడ టీడిపి నాయకులను తీసుకువస్తావా అంటు తాళంతో తన కంటిలో పొడించినట్లు తెలిపారు. కంటిలో నుండి రక్తం కారడంతో తనను స్థానిక ఏరియా ఆసుపత్రిలోకి తమ బంధువులు తీసుకువచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపాడు, అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

సరిహద్దు గొడవతో దాడి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని వలివర్తిపాడు గ్రామానికి చెందిన జువ్వనపూడి సునీల్‌పై ప్రశాంత్ రాడ్డుతో దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. ఆదివారం స్థానిక ఏరియా అసుపత్రిలో అవుట్ పోస్టు పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం ఆదివారం రాత్రి సరిహద్దు గొడవలను పురష్కరించుకుని జువ్వనపూడి సునీల్‌పై జవ్వనపూడి ప్రశాంత్ రాడుతో దాడి చేసినట్లు పిర్యాదు చేయడం జరిగిందని, సునీల్‌కు తలకు బలమైన గాయం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఆవుట్‌పోస్టు పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : గత ప్రభుత్వం ఆర్యవైశ్యులకు చేసింది ఏమీ లేదని తాను వారికి పూర్తిగా అండగా ఉంటానని మచిలీపట్నం జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య ప్రముఖులు, పెద్దలు, పూజ్యులైన శ్రీ గుడివాడ వెంకట గున్నయ్య శెట్టి గారి కాళ్లు మొక్కి ఆశీస్సులు పొందిన మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర. స్థానిక బృందావనపుర కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ సోమయాజీ వైశ్య సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కొల్లు రవీంద్ర,మాజీ ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మరియు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వైశ్య సమాజానికి ఇప్పటి వరకు విశేష సేవలు అందించిన గున్నయ్యశెట్టిని కొల్లు రవీంద్ర ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు.

ఈస్టర్ వేడుకల్లో కొడాలి, వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : క్రీస్తు పునరుద్ధారణ పండుగను పురష్కరించుకుని పట్టణంలో ఆదివారం జరిగిన ప్రార్థనలలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ విశ్వాసులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలందరి జీవితాల్లో ఉత్సాహం, ఆరోగ్యం, శాంతి సామరస్యాలను తీసుకురావాలని వెనిగండ్ల రాము అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అన్నారు. ఈ పండుగ రోజు దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలన్నారు.

బాలశౌరిని కలిసిన కుమార్ రాజా

విశాలాంధ్ర-కూచిపూడి : మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ప్రస్తుత పార్లమెంటు సభ్యులు వల్లభనేనిబాలశౌరిని ఆయన స్వగృహం వద్దపామర్రు నియోజకవర్గ ఎన్ .డి. ఏ. కూటమి అభ్యర్థి (తెలుగుదేశం) వర్ల కుమార్ రాజా ఆదివారం కలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా పుష్పగుచ్ఛం అందజేశారు.

వేణుగోపాలుని దేవాలయంలో ధ్వజ కళా వాహనం

విశాలాంధ్ర-కూచిపూడి : మహాకవి క్షేత్రయ్య ఆరాధ్య దైవమైన మొవ్వ శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆది వారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలతో, వేదమంత్రాల నడుమ ధ్వజకళావాహన కార్యక్రమం అశేషభక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితులు వేదాంతం హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . అనంతరం మండవ దినకర్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి శాంతి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. దేవాలయ అర్చక సోదరులు దీవి సీతారామ హనుమాన్, వంశీ మోహన్ లు కార్యక్రమానికి సహకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిసలాది వెంకటసుబ్బారావు, గ్రామ పెద్దలు మండవ వెంకట రావు,మండవ కోటేశ్వర రావు,మండవపిచ్చేశ్వర రావు,మండవ కృష్ణా రావు,సుబ్బారావు, నందిపాటి వెంకటేశ్వర్లు మరియు గ్రామస్థులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మురుగు కాలువల్లో పూడికలు ఎప్పుడు తీస్తారు?

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లాలో దీర్ఘకాలికంగా మురుగు కాలువలలో పూడిపోయిన పూడిక తీస్తారా అని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మురుగు కాలువలో పూడిక తీయించకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటలు మునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన పంట నీటి పాలు కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అనేక మురుగు కాలువల్లో పూడిక తీయించి దాదాపు 15 సంవత్సరాలు దాటిందని పేర్కొన్నారు. తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలునీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అకాల వర్షాలకు నారుమళ్ళు మునిగిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు అలాగే మిచాంగ్ తుఫాన్ వల్ల చేతికి వచ్చిన పంట నీట మునిగి మొక్కలు రావటంతో గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడిన సంగతిని సైతం వెల్లడించారు. ఈ నేపద్యంలో మురుగు కాలువల్లో యంత్రాలు ఉపయోగించి పూడిక తీయించాలని డిమాండ్ చేశారు. మురుగు కాలువలలో పూడిక పూడిక తీయించాలని స్పందనలో రైతులు అర్జీలు దాఖలు చేశారని తెలిపారు. ఇప్పటికే అధికారులకు పూడిక తీతపై ఆదేశాలు జారీ చేసినట్లయితే ఎన్నికల నిబంధనల అధికారుల నుండి అనుమతి తీసుకుని ఈ వేసవిలో మేజర్, మైనర్, చిన్న చిన్న మురుగు కాలువల్లో పూడిక తీయించి రైతులను ఆదుకోవాలని కోరారు.

కాళ్ల వాపులు, జ్వరాలు

హడలెత్తిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర-చాట్రాయి: చిన్నంపేటలో కాళ్ళ వాపులతో జ్వరాలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో గత కొద్ది రోజులుగా ప్రజలకు జ్వరాల ఉధృతి పెరుగుతుందని పలువురు అంటున్నారు. వాపులు విపరీతంగా రావడం ఒళ్ళు నొప్పులు తీవ్రంగా ఉండడం వల్ల భయపడుతున్నారు. జ్వరంలో కాళ్లు వాడి వల్ల నీరు వస్తుందా లేకపోతే ఏదైనా కొత్త వ్యాధి సోకిందా అని కూడా ప్రజలు భయాందోళన గురవుతున్నారు.

పేకాట శిబిరం పై దాడి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు గ్రామ శివారులో ఆదివారం నిర్వహించిన పేకాట శిబిరంపై చేసిన దాడిలో 8 మంది పేకాట రాయుళ్ళను అదుపులోక ి తీసుకొని, రూ.12,480 నగదును సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.

కొల్లు రవీంద్రను విమర్శించే హక్కు నానికి లేదు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : ప్రజల నీటి కష్టాలపై కొల్లు రవీంద్రను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పేర్ని నానికి లేదని తెలుగుదేశం నాయకుడు మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ, కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్, కాగిత గోపాలరావు, తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు, కుంచె నాని, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇమ్మా బత్తుల దిలీప్ కుమార్, కే పి రామస్వామి, వనం సునీల్, గుమ్మడి ముఖర్జీ, కారం కి ఏడుకొండలు తదితరులు ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం నియోజకవర్గం లో త్రాగునీరు లేక గ్రామాల్లోని ప్రజలు అల్లాడిపోతున్నారు అన్నారు. గతంలో రోజు విడిచి రోజు నీరు అందించిన పాలకులు నేడు మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు అందిస్తున్నారంటే నేటి వైసిపి పాలనలో మంచినీరు కూడా ప్రజలకు అందించలేని దుస్థితిలో వైసీపీ పాలకులు ఉన్నారని మండిపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీసం ఒక బిందె మంచినీరు ఇచ్చే పరిస్థితి లేదని, పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే నేడు ప్రజలకు ఈ పరిస్థితులు దాపురించాయి అన్నారు. గతంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజల నీటి అవసరాలు తీర్చేలాగా మచిలీపట్నం నియోజకవర్గం లో చివరి ప్రాంతాలలో ఎనిమిది రిజర్వాయర్లు కట్టి, మంచినీటి పైపులైన్లు లీకేజీలు సరి చేయించి మండు వేసవిలో కూడా ప్రజలకు మంచినీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది, కొల్లు రవీంద్ర దే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని అసమర్థత వల్ల ఈనాడు మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రజలకు మంచినీటి కష్టాలు వచ్చాయని మండిపడ్డారు. గతంలో కూడా వేసవిలో మంచినీటి ఇబ్బందులు వస్తే కృష్ణా నదిలో నుండి మోటార్లతో నీరు మచిలీపట్నంలోని పంపుల చెరువు వరకు కాలువల ద్వారా తోడించి ప్రజల మంచినీటి కష్టాలు కొల్లు రవీంద్ర తీరిస్తే, పేర్ని నాని పాలనలో ప్రజలకు బిందెడు మంచినీరు కూడా ఇవ్వలేకపోవడం ప్రజలు గమనించాలి అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం లోని ప్రజలు ఆలోచన చేసి కొల్లు రవీంద్ర పాలనలో ఏ విధంగా ఉంది, పేర్ని నాని కుటుంబ పాలనలో ఏ విధంగా ఉందో చిత్తశుద్ధితో ఆలోచించి వచ్చే ఎన్నికలలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసే కొల్లు రవీంద్రకు ఓటు వేసి గెలిపించి, మంచినీరు కూడా అందించలేని పేర్ని కుటుంబాన్ని తరిమి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినిత్యం మచిలీపట్నం నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకునే మాజీ మంత్రి కొల్లు రవీంద్రను విమర్శించే నైతిక హక్కు పేర్ని నానికి లేదు అన్నారు.

గురుకులల్లో ప్రవేశానికి 5 వరకు పొడిగింపు

విశాలాంధ్ర-టీ నరసాపురం: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాల యాల్లో ప్రవేశానికి ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఆ పాఠశాలల ఏలూరు జిల్లా కన్వీనర్, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి ఎస్ బి శంకర రావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 50 పాఠశాలలు,10 జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల,(సాధారణ, మైనారిటీ) మొత్తం 61 విద్యాలయాలు నడపబడుతున్నా యని ఆయన తెలిపారు. ఈ పాఠశాల, కళాశాలల్లో ఖాళీలు నింపుటకు ఏప్రిల్ 25వ తేదీన పాఠశాల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులు ఈ నెల5 లోపు ఆన్ లైన్‌లో http//: aprs.apcfss.in ద్వారా పాఠశాల విద్యార్థులు 100/-రూపాయిలు కళాశాల విద్యార్థులు 300/- రూపాయిలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

కొల్లేరు సరస్సు పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఎంతో విశిష్టత ఉన్న కొల్లేరు సరస్సును చేపల చెరువులుగా మార్చకుండా, సంప్రదాయక వ్యవసాయం చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకుంటు, కొల్లేరు సరస్సు పరిరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలని, ప్రజలు అటవీశాఖ కు సహకరించాలని డి.యఫ్.ఓ హిమ శైలజ కోరారు.కొల్లేరు అభయారణ్యం పరిధిలో 5వ కాంటూర్ లో చేపల చెరువులు ,ఆక్వా కల్చర్ చేయరాదని స్పష్టం చేశారు. రైతుల పట్టా భూములలో సాంప్రదాయక వ్యవసాయం చేసుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని అటవీ శాఖ అధికారులు చెప్తున్నప్పటికి, నిడమర్రు గ్రామంలో వ్యవసాయం కొరకు భూమిని బాగుచేస్తామని చెబుతూ, చేపల చెరువులకు అనుగుణంగా చేస్తున్న త్రవ్వకాలను అటవీశాఖ అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారన్నారు. జిల్లా యంత్రాంగం ,రెవిన్యూ, పోలీస్ వారి సహకారం తో అక్కడున్న ట్రాక్టర్లు ని బైటకి పంపివేసి, చెరువుల పనులను నిలిపివేయడం జరిగిందన్నారు. విశిష్టత కలిగిన సర స్సును కాపాడుకుంటూ పర్యవరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు.

పాటలు, రచయితల వర్క్ షాప్ జయప్రదం చేయండి: ప్రజానాట్యమండలి

విశాలాంధ్ర-భీమవరం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఏప్రిల్ 2, 3, 4వ తేదీల్లో డాక్టర్ చెలికాని రామా రావు భవనంలో జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్రస్థాయి పాటలు రచయితల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కన్వీనర్ బల్ల దుర్గారావు కోరారు. ఆదివారం భీమవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో అధికార పార్టీలో ఉన్నటువంటి నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ మళ్లీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం వారు చేస్తున్న కుటీల ప్రయత్నాలను త్రిప్పి కొట్టడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ వామపక్ష పార్టీల అభ్యర్థులు గెలిపించుకోవడానికి ఈ శిబిరం జరుగుతున్నందున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రజా నాట్యమండలి గాయకులు రచయితలు ఈ వర్క్ షాప్ లో పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

విశాలాంధ్ర-విజయవాడ : నక్క రాములు కోటేశ్వరమ్మ స్మారక చలివేంద్రాన్ని స్థానిక 36వ డివిజన్ బీఆర్టీఎస్ రోడ్డు నందు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోటేశ్వర రావు మాట్లాడుతూ వేసవి కాలం కావటంతో ఎండలు అధికంగా ఉన్న సందర్భంగా ట్రస్ట్ వారు వృద్ధులకు మహిళలకు బాటసారులకు మంచి నాణ్యమైన మంచినీరు అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటపై ట్రస్ట్ వారిని అభినందించారు. వేసవి ప్రారంభంలోనే నగరంలో తాగునీటి కష్టాలు ఎదురవుతున్నాయని చెప్పారు. అనేక డివిజన్‌లలో మున్సిపల్ వాటర్ సరఫరా కాకపోవటంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాబోయే కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రతి కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము కార్యవర్గ సభ్యులు ఎస్.సాంబశివరావు, ప్రముఖ న్యాయవాదులు కే అన్నారావు, గొరుపర్తి శ్రీనివాసరావు, గుర్రం జమలయ్య, జె భాస్కర్, జి శ్రీనివాసరావు, గుర్రం కుమార్, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, ట్రస్ట్ వ్యవస్థాపకరాలు నక్క రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా 100 మంది ఆటో డ్రైవర్స్‌కి కాకిషర్ట్స్, స్వీట్స్, హాట్, అరటిపండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు.

కత్తులతో దాడిచేసిన వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు చిన్న తిరునాళ్లలో జరిగిన వివాదం ఇరు వర్గాల గొడవగా మారి ఒక వర్గం వారిపై కత్తులతో దాడి చేసిన ఘటనలో పదిమంది యువకులపై కేసు నమోదు చేసి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లోఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుణాల సందర్భంగా పసుపు కుంకుమ బండ్లు వస్తుండగా పాగా గోపాలరావు మరియు రాము ఇద్దరు అన్నదమ్ములు సెంటర్లో ఉండగా దేరంగుల యాదగిరి మరియు మక్కెళ్ళ శ్రీకాంత్ ఇద్దరూ కలిసి వెళుతూ శ్రీకాంత్ రామును ఏరా బామ్మర్ది అని పిలవగా ఆ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు దీనిని దృష్టిలో ఉంచుకొని ఈనెల 29న రాత్రి పది గంటల సమయంలో యాదగిరి గోపి అనువారు కలిసి గోపాలరావు స్నేహితుడైన దొడ్ల ఆనందమోహన్ ను కొట్టుచుండగా అక్కడున్న కొందరు వారికి సర్ది చెప్పి వారిని అప్పటినుండి పంపించి వేశారని మరు స టి రోజు సాయంత్రం రాజేష్ గోపాలరావు విగ్నేశ్వర్ నవీన్ మరి కొంతమంది కలిసి వెళుతూ సెంటర్లో ఉన్న యాదగిరి శ్రీకాంత్ వారిని చూసి ఒకరినొకరు దూషించుకున్నారు అనంతరం రాత్రి ఏడు గంటల సమయంలో టౌన్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని ఉన్న రాజేష్ గోపాలరావు నవీన్ విగ్నేష్ మహేష్ పై యాదగిరి శ్రీకాంత్ వీరయ్య గణేష్ గోపి నరసింహారావు శ్రీనివాసరావు రాంప్రసాద్ ఉపేంద్ర చైతన్య లు ఆటోలో వచ్చి కర్రలు కత్తులు పట్టుకొని తిట్టుకుంటూ వారిపై దాడికి దిగారు ఈ దాడిలో రాజేష్ నవీన్ గోపాలరావు విగ్నేశ్వర్లకు గాయాలయ్యాయి వెంటనే వారిని స్థానికులు 108 వాహనం జగ్గయ్యపేటకు తరలించి మెరుగైన వైద్యం అందించారు వీరిలో ముగ్గురు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని మరొకరికి మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు బాధితుల కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల్ని అదుపులో తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ స్థానిక ఎస్సై రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీని సెర్ఫ్ సీఈవో ఆదేశాలను సవరించండి

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామ,వార్డు సచివాలయాలు, గ్రామపంచాయతీ సిబ్బందిని ఉపయోగించుకొని పింఛన్లను ఇంటింటికి వెళ్లి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సెర్ఫ్ సీఈవోకి అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు లేవని, కొన్ని గ్రామాలు కనీసం గ్రామ సచివాలయాలకు వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల కు పైగా దూరం ప్రయాణించాల్సి ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సెర్ఫ్ సీఈఓ ఇచ్చిన ఉత్తర్వులను సవరించి సచివాలయ సిబ్బందిని, గ్రామపంచాయతీ సిబ్బందిని ఇళ్లకు పంపి పెన్షన్లు పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : సోమవారం సా॥ 6:25

సహరి : మంగళవారం ఉ॥ 4:43

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

గృహ సారథి.. ప్రలోభాల వారధి...!

-ఎన్నికల్లో అధికార పార్టీ ప్రత్యేక సైన్యం

-వలంటీర్ల స్థానంలో రంగంలోకి

రానున్న సార్వత్రిక అధికారం కోసం పార్టీలు కుస్తీలు పడుతున్నాయి... అధికారి పార్టీ తిరిగి అధికారం దక్కించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయి.. ఎన్నికల కమీషనరు వలంటీర్లను విధులకు దూరంగా ఉండాలని చెప్పడంతో ప్రత్యామ్నాయంగా అధికార వైసీపీ పార్టీ వలంటీర్ల స్థానంలో గృహ సారథులను రంగంలోకి దించుతోంది.... వలంటీర్లను ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా వాడుకునే విషయంలో ఆంక్షలు ఉంటాయని వైసీపీ నేతలు ముందుగానే గ్రహించి, ఇప్పుడు గృహ సారథులను రంగంలోకి దించుతున్నారు...

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : ఇన్నాళ్లు సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని అధికార పార్టీ నేతలు అతి విశ్వాసం చూపించారు. తీరా ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది నమ్మకం సడలిపోతోంది. దీంతో విజయం కోసం కొత్తదారులు వెతుకుతున్నారు.

ప్రజాదానంతో గౌరవ వేతనం పొందుతున్న గ్రామ, వార్డు వాలం టీర్లను ఎప్పటికీ ఎన్నికల ప్రచారాల్లో వినియోగించు కుంటున్నారు. అది తప్పు అని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పినా చెవికెక్కించుకోవడం లేదు. విపక్షాల ఫిర్యాదుల మేరకు కొంతమంది వలంటీర్లపై ఉన్నతా ధికారులు వేటు వేయాల్సి వస్తోంది. దీంతో వైకాపా నేతలు వలంటీర్ల స్థానంలో గృహ సారథులను రంగంలోకి దించుతున్నారు.

వలంటీర్లకు సమాంతరం గృహసారథులు

వలంటీర్లను ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా వాడుకునే విషయంలో ఆంక్షలు ఉంటాయని వైసీపీ నేతలు ముందుగానే గ్రహించారు. వారికి సమాంతరంగా 50ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సార థులుగా అధికార పార్టీ కార్యకర్తలను నియమించుకు న్నారు. వాలంటీర్ల దగ్గర ఓటర్లకు సంబంధించి ఏ సమాచారమైతే ఉందో గృహ సారథుల దగ్గర అదే సమాచారం ఉంది.

దీంతో వలంటీర్లు బహిరంగంగా తిరక్కపోయినా ఈ సారథులను ప్రలోభాలకు వారధు లుగా అధికార పార్టీ నేతలు వినియోగించుకునేందుకు పావులు కదుపుతున్నారు. అయితే ఇప్పటికే కొన్ని చోట్ల లబ్ధిదారులకు గృహ సారథులను అనుసంధానం చేసేశారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటా పరిచయాలు చేయించారు. ఇటీవల గడపగడపకు సంక్షేమ పథకాల కరపత్రాలను వాలంటీర్లు వీరితోనే ఇంటింటా పంపిణీ చేయించారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లపై కొరడా ఝుళిపిస్తుండడంతో పాటు విధుల నుంచి తొలగిస్తుండ డంతో చాలామంది వలంటీర్లు ప్రచారాలకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో అధికార పార్టీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థులు సచివాలయ గృహ సారథు లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దిశా దేశం చేస్తున్నారు. ప్రచార సమయంలో వీరిని వెంటబెట్టుకుని పథకాలపై ప్రచారం చేస్తూ ఓటు వేయాలని కోరుతున్నారు. సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలం టీర్లతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండి సమాచారం అందిస్తున్నారు. మీకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూ రింది. జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరుతు న్నారు. లేకపోతే మీ పథకాలు ఆగిపోతాయని ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగుతున్నారు.

యువత, మహిళలే టార్గెట్..

మహిళా ఓటర్లు పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. దీంతో గ్రామైక్య సంఘాల నేతలతో సమా వేశాలు ఏర్పాటు చేసి వాళ్ళ ఓట్లు ఎలా రాబట్టుకో వాలా అని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పొదుపు సంఘాల లీడర్లు, వివోఏలు, ఆర్పీలకు చీరలు, కుక్కర్లు, నగదు తాయిలాలను అందించడం మొదలుపెట్టేశారు. మండలాల వారీగా వారికి కాను కలు అందించేందుకు గృహ సారుథులకే బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అభ్యర్థుల తరఫున వారి కుటుంబ సభ్యులను మహిళా సంఘాల చెంతకు తీసుకువెళ్లి బొట్టు పెట్టి, పసుపు కుంకుమలతో పాటు కానుకలు అందిస్తున్నారు. యువ ఓటర్లను ఆకర్షించడానికి రాత్రివేళ విందు రాజకీ యాలు నడుపుతున్నారు. యువ ఓటర్లకు క్రీడా సామాగ్రిని ఎరవేస్తున్నారు. పోలింగ్‌కు ఎక్కువ రోజులు ఉండడంతో రోజు ఎన్నికల ర్యాలీలు, ప్రచారాలకు యువతను గృహసారథులు, సచివాలయ కన్వీనర్లను స్థానిక నేతలు సిద్ధం చేస్తున్నారు.

నటుడు, దర్శకుడు జీఆర్‌కెకు కళానీరాజనాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : దృశ్య వేదిక సాంస్కృతిక సేవా సంస్థ నెలవారీ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం హను మంతరాయ గ్రంథాలయం కళావేదికపై జరిగిన నృత్య, నాటిక కళా ప్రదర్శనలు ప్రఖ్యాత నటులు దర్శకులు ప్రయోక్త జి రాధాకృష్ణమూర్తి గారికి అంకితమిస్తూ ప్రదర్శితమయ్యాయి. ప్రారంభంలో సింగారమణి చిముదూరి అజయ్ కుమార్ శిష్య బృందం భానుశ్రీ, నవ్య సువర్ణ, షేక్ బింబిత, తానియా సిరి, చైత్ర తదితరులు ఆనంద నర్తన గణపతిం, భామనే సత్యభామనే, సూర్యాష్టకం అర్ధనారీశ్వర స్తోత్రం అంశాలను రమణీయంగా ప్రదర్శించారు. తదుపరి సమర్పణలో మునిపల్లి విద్యాధర్ రచించగా కత్తి శ్యాంప్రసాద్ దర్శకత్వం వహించిన స్వర్ణకమలం నాటిక ప్రదర్శనమైంది. అభ్యుదయ భావాలు ఉండి కూడా తనకంటే నా భార్యకు ఎక్కువగా వచ్చే పేరును సరే అక్క ప్రతీకారంతో దాడి చేసి అవమానపరిచి తన తప్పు తెలుసుకొని క్షమాపణలు కోరే ఇతివృత్తంతో నటీనటులుగా సోమిశెట్టి అమృత వర్షిణి, కత్తి శ్యాంప్రసాద్, బొర్రా నరేన్, యజ్ఞల విజయసాగర్ లు వారి వారి భూమికలను పాత్రోచితంగా పోషిస్తూ నటించారు.

క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మెదడులోని ఎడమ ఫ్రంటల్ లోబ్ ఆర్టీయో వీనస్ మాల్ఫార్మేషన్ (ఏవీఎం) అనే వ్యాధితో బాధపడుతున్న 52 ఏళ్ల వ్యక్తికి రేడియేషన్ అంకాలజిస్ట్ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ అరుదైన చికిత్సను విజయవతంగా నిర్వహించినట్లు రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.మణి కుమార్ తెలిపారు. అసాధారణంగా రక్త నాళాలు చిక్కుముడి పడటాన్ని ఏవీ వైక ల్యంగా పేర్కొంటారని, అత్యాధునిక న్యూరో అంకాలజికల్ చికిత్సలలో ముఖ్య మైన మైలురాయిగా నిలిచిన హాల్సియాన్ సిస్టమిని ఉపయోగించి రోగికి స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

టీడీపీ నేత కన్నా మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: టీడీపీ విస్సన్నపేట నాయకుడు ఆరికపూడి వీరయ్యచౌదరి(47) (కన్నా) ఆదివారం సాయంత్రం మరణించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆపార్టీలో కొనసాగిన ఆయన మూడేళ్ల క్రితం సొంత ఖర్చుతో విస్సన్నపేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఎంపీ కేశినేని నానితో ఆవిష్కరింపజేశారు. పట్టణస్థాయిలో పలు పదవుల్లో ఆయన పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణిం చినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కన్నా మరణ సమాచారం తెలుసుకున్న పలువురు గ్రామ ప్రముఖులు, వివిధ రాజకీయపార్టీల కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టీడీపీ నాయకుల శంఖారావం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తోకలిసి స్థానిక వసంత కాలనీ నందు శంఖారావంతో పాటు ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రేపు జరగబోవు 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి నందిగామ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ని తంగిరాల సౌమ్య తో పాటు విజయవాడ పార్లమెంట్ పోటీ చేయుచున్న ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజల తెదేపా నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడు తూ మన రాష్ట్రానికి రాజధాని కావాలన్నా మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు కావాలన్నా నిరుద్యోగులకు జాబు రావాలన్నా బాబుకు మీరంతాఓటు వేసి గెలిపించాలని ప్రజలకు తెలియజేయడమైనది. అనంతరం టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి నటువంటి సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు తోట మల్లీ, నాగవరపు స్వామి, కేబుల్ ప్రసాద్,షేక్ రఫీ, ఇమ్రాన్, నాగవరపుజ్యోతి, పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : జె ఎస్ ఎస్ సరాగాల సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సంగీత విభావరి సురాగాలతో సరాగాల పాటలను అందిస్తూ శ్రోతలను పరవశింప చేసింది. సంస్థ అధ్యక్షురాలు ఝాన్సీ పర్యవేక్షణలో దాదాపు 25 మంది గాయనీ గాయకులు నాటి నేటి మేటి చిత్రాలలోని సంగీత సాహిత్యాల వైభవాన్ని చాటే పాటలను శృతిలయల మేళవింపుతో రసభరితంగా దాదాపు పది గంటల పాటు సుమారు 80 చిత్ర గీతాలను పాడి వినిపించారు. వేదికపై పలువురు ప్రముఖులకు ఆత్మీయ సత్కారం జరిగింది. నిర్వహణ చింతకాయల చిట్టిబాబు చేశారు.

డొంక రోడ్లను అభివృద్ధి చేస్తా : కరిసే మధు

విశాలాంధ్ర-వత్సవాయి: మక్కపేట-కన్నెవీడు గ్రామాల మధ్య డొంక రోడ్డు అభివృద్ధి చేస్తానని జై భీమ్ రావు భారత పార్టీ జగ్గయ్యపేట అభ్యర్థి కరిసే మధు అన్నారు. మండలంలోని మక్కపేట మరియు కన్నెవీడు గ్రామాల మధ్య దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని డొంక రోడ్లను వేయిస్తానని అన్నారు. ఈ డొంక రోడ్డుమీదుగా ప్రతిరోజు ఇరు గ్రామాల రైతులు, బాటసారులు,వ్యవసాయ కూలీలు, వ్యవసాయ, వ్యాపార పనులు నిమిత్తం ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా అప్పుడప్పుడు స్మశాన వాటికకు వెళ్లేటువంటి వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, డొంక రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఇరుకుగా,రెండువైపుల ముళ్ళ కంచెలతో మూసుకుపోయి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఇన్ని ప్రభుత్వాలు మారినా ఈ రహదారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉందని,ఇప్పటికైనా ఈ రెండు గ్రామాల రైతులు ఎస్సీఎస్టీబీసీ మైనారిటీ,బడుగు బలహీన వర్గాల వారు నమ్మకంతో గెలిపించినట్లయితే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతానని ఆయన అన్నారు.

కొత్త ఏసీ రేంజ్‌ను ఆవిష్కరించిన పానసోనిక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ప్రముఖ సాంకేతికత కంపెనీ అయిన పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా, రాష్ట్ర మార్కెట్‌లో 2024 శ్రేణి కొత్త ఎయిర్ కండిషనర్‌లను ప్రవేశపెట్టింది. విస్తృత శ్రేణి 1.0, 1.5, 2.0 టన్నుల మోడల్స్ లో.. మొత్తం 60 మోడల్స్ ను కలిగి ఉంది. తాజా శ్రేణి ఎయిర్ కండిషనర్లు ఇప్పుడు అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్‌లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, పానసోనిక్ బ్రాండ్ స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా పీఎంఐఎన్ ఎయిర్ కండీషనర్స్ గ్రూప్ బిజినెస్ హెడ్ అభిషేక్ వర్మ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన అధ్యయనం మేరకు, కొత్త శ్రేణి పానసోనిక్ ఏసీలు అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ఎయిర్ కండీషనర్‌లను అభివృద్ధి చేయడంలో 65 సంవత్సరాలకు పైగా నైపుణ్యంతో పానసోనిక్ కొత్త శ్రేణి ఏసీలు టెక్-ఎనేబుల్ గా ఉంటాయని వర్మ పేర్కొన్నారు.

క్రెడాయ్ వాల్ ఆఫ్ క్రైండ్‌నెస్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : వ్యాపారం, సంఘసేవను ప్రథమ కర్తవ్యంగా క్రెడాయ్ కొనసాగుతోందని క్రెడాయ్ జాతీయ సంయుక్తకార్యదర్శి సౌత్ జోన్ బి రాజశ్రీనివాస్ పెర్కొన్నారు . ఆదివారం గురునానక్ నగర్లో క్రెడాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . క్రెడాయ్ ప్రధానకార్యదర్శి వి శ్రీదర్ అతిధులకు స్వాగతమ్ పలికారు . పేదలకు దుస్తులు, విద్యార్థులకు పుస్తకాలు, చెప్పులు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశానికి క్రెడాయ్ విజయవాడ నగర అధ్యక్షులు దాసరి రాంబాబు అధ్యక్షత వహించారు. రాజశ్రీనివాస్ మాట్లడుతూ సమాజసేవ అభిమ తంగా క్రెడాయ్ అనేక సేవాకార్యక్రమాలు సిఎసార్ కార్య క్రమం క్రింద నిర్వహిస్తుందన్నారు . అందులో భాగంగానే విజయవాడ లోని పోష్ ఏరియా అయిన గురుణాంక్ నగర్లో వాల్ ఆఫ్ కాయిండ్నెస్ ప్రాంగణాన్ని ఎర్పాటు చెయడం జరిగిందన్నారు . బిల్డర్ రవీంద్ర కుమార్ అతివిలువైన స్తలాన్ని వాల్ ఆఫ్ కయిండ్నెస్ కోసం ఇవ్వడం సంతోషకరమన్నారు ఈ ప్రాంగణం ద్వారా నిరుపేదలకు చేయితనివ్వనున్నామ న్నారు. సహృదయం కలవారి అందించిన దుస్తులు, చెప్పులు, పుస్తకాలు, పాతవస్తువులను నిత్యం స్వీకరించి వాటిని అవసరం ఉన్న నిరుపేదలకు ఇస్తామన్నారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ళ శివారెడ్డి మట్లాడుతూ సంఘసేవలో క్రెడాయ్ ఎప్పుడూ ముందువుంటుందని అదేక్రమంలో విజయవాడ లో వాల్ ఆఫ్ కయిండ్నెస్ ఎర్పాటు అయిందన్నారు . క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ ప్రెశిడెంట్ వైవీ రమణరావు మట్లడుతూ వ్యాపారంతో పాటు సమాజసేవను చేస్తూ అనేకరూపాల్లో అవసరార్థులకు చేయూతనివ్వడం జరిగిందన్నారు. ఇలాంటి సెంటరులు రాష్ర వ్యాప్తంగా ఎర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్రెడాయ్ విజయవాడ శాఖ అధ్యక్షులు దాసరి రాంబాబు మాట్లడుతూ వాల్ ఆఫ్ కయిండ్నెస్ ద్వారా సమాజంలొ ఉన్న నిరుపేదలకు చేయూతనివ్వనున్నామని సహృదయంతో దాతలు సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ నాయకులు అరె శివారెడ్డి,కె రాజేంద్ర , రమేష్ అంకినీడు , కె ఎస్సి బోసు , బి శ్రీనివాస రావు, తేజేశ్వరరావు , తుమ్మల వంశీ , క్రెడాయ్ సిఎస్సార్ కన్వినర్ సతిష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.122/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar,Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **Set aside obaitment** చేయమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టు వారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024 వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల 15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.118/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o. Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar,Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **Set aside obaitment** చేయమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టు వారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024 వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల 15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.117/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o. Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar, Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **1,168 రోజుల** ఆలస్యమును మన్నించమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టువారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల **15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.119/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o. Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar, Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **507 రోజుల** ఆలస్యమును మన్నించమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టువారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల **15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.120/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o. Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar, Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **507 రోజుల** ఆలస్యమును మన్నించమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టువారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల **15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL
I.A.No.121/2023 in O.S. No: 153/2011
Mohammad Babu Saheb - అర్జీదారు/వాది
-Vs -
Smt. Shahina Begum @ Shahina Sulthana. - రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
7 మరియు 8వ రెస్పాండెంటులకు నోటీసులు
(R.7) Shaik Chandani, W/o. Late Noorullah @ Babu, Muslim, aged about 45 yeas, r/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.
(R.8) Rafi, S/o Late Noorullah @ Babu, Muslim, Aged about 21 years, Hanuman Nagar, Gundala, Vijayawada
పై తెలిపిన రెప్పాండెంట్స్, 7 మరియు 8వ రెస్పాండెంటు, అయిన మీపై **933 రోజుల** ఆలస్యమును మన్నించమని కోరుతూ పై కోర్టులో పై దావాలో అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టువారు పై కేసులో మీ హాజరు నిమిత్తం **15-04-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జికి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల **15-04-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ వరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 15-04-2024
యం.డి.వి. జోగయ్య శర్మ,
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు